విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, ఆదివారం 13, జూలై 2025

అహోబిలంలో సినీ గాయకుడు

విజయ్ ప్రకాష్..

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : ప్రముఖ సినీ గాయకుడు విజయ ప్రకాష్ కుటుంబ సమేతంగా ఎగువ దిగువ అహోబిలం లక్ష్మీనరసింహ స్వామి, అమ్మవార్లను దర్శించుకున్నారు. ఆలయం వద్దకు చేరుకోగానే ఆలయ అర్చకులు విజయ్ ప్రకాష్, కుటుంబ సభ్యులకు స్వాగతం పలికారు. అనంతరం వారు స్వామివారిని దర్శించుకుని అభిషేకం, అర్చన పూజలు చేశారు. దర్శనం అనంతరం ఆలయ అర్చకులు వారికి స్వామి వారి ప్రసాదాలు అందించి ఆశీర్వచనం చేశారు. అహోబిలం ఆలయ పరిసరాలు ఎంతో అందంగా ఉన్నాయని విజయ్ ప్రకాష్ కొనియాడారు.

సుదూర ప్రాంతాల్లో చౌక దుకాణాలు

ప్రభుత్వ నిబంధనలకు తూట్లు పొడుస్తున్న డీలర్లు

పర్యవేక్షణ మరచిన అధికారులు

విశాలాంధ్ర - శిరివెళ్ల : మండల పరిధిలోని ఆయా గ్రామాలలో ప్రభుత్వ చౌక దుకాణాలు రేషన్ కార్డుదారులకు సుదూర ప్రాంతా ల్లో ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మహిళలు అనారోగ్య పరిస్థితులకు గురైన కార్డుదారులు దూరంగా ఉన్న రేషన్ షాపులకు వెళ్లి సరుకులు తెచ్చుకోవాలంటే సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుం దని అంటున్నారు. ఎప్పుడు చౌక దుకాణం తేరుస్తారో ఎప్పుడు మూస్తారో తెలియని పరిస్థితి నెలకొని ఉన్నదని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం చౌక దుకాణాలకు టైమింగ్ పాటించాలని ఆదేశించిన ప్పటికీ ప్రభుత్వ ఆదేశాలను పాటించకుండా లెక్కచేయడం లేదని రేషన్ కార్డుదారులు వాపోతున్నారు. ప్రభుత్వ చౌక దుకాణం ఓపెన్ చేయాల్సిన సమయంలో తాళాలు వేసి పొంతన లేని సమాధానాలు చెబుతూ ఇతర ప్రాంతాల్లో పట్టణాల్లో వ్యక్తిగత పనుల్లో సంచరిస్తు న్నట్లు పేర్కొంటున్నారు. శిరివెళ్ల గ్రామంలోని 1వ ప్రభుత్వ చౌక దుకాణం కార్డుదారులకు దూరంగా ఉండడంతో అక్కడ ఉన్నటు వంటి మహిళలు, అనారోగ్య పరిస్థితులు ఎదుర్కొంటున్న వారు 1వ సెంటర్‌కు వెళ్లి సరుకులు తెచ్చుకోవడానికి అష్ట కష్టాలు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. తీరా సరుకులు తెచ్చుకుందామని షాపు వద్దకు వెళితే అక్కడ షాపు తాళం వేసి ఉండడం దుకాణంలో ఉండాల్సిన వారు ఎక్కడో వ్యక్తిగత వ్యాపారంలో మునిగి తేలుతున్న ట్టు కార్డుదారులు పేర్కొన్నారు. స్థానిక రెవెన్యూ శాఖ మరియు పౌరసరఫరాల శాఖ పర్యవేక్షణ మరిచిందని కనీసం నామమాత్రపు తనిఖీలైన చేయడం లేదని ప్రభుత్వ చౌక దుకాణాలు సమయ భావం పాటిస్తున్నాయా లేదా అని ఏమాత్రం పట్టించుకోవడంలేదని అసలు పర్యవేక్షణ చేసే బాధ్యత వారికి ఉందా లేదా అన్న సందేహాన్ని రేషన్ కార్డుదారులు వ్యక్తం చేస్తున్నారు. 1వ ప్రభుత్వ చౌక దుకాణాన్ని రేషన్ కార్డులు అధికంగా ఉన్న ఏరియాకు బదిలీ చేసి కార్డుదారులు తంబు వేసే విధంగా సరుకులు సకాలంలో తెచ్చుకునే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని రేషన్ కార్డుదారులు పేర్కొంటున్నారు.

అక్రమంగా జైళ్లకు పంపుతున్న కూటమి ప్రభుత్వం

విశాలాంధ్ర - బనగానపల్లె: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రెడ్ బుక్ రాజ్యాంగం పేరుతో అక్రమంగా జైల్లోకి పంపిస్తుందని బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, పాణ్యం మాజీ ఎమ్మెల్యే వైసిపి పార్టీ జిల్లా అధ్యక్షుడు కాటసాని రాంభూపాల్ రెడ్డి పేర్కొన్నారు. బనగానపల్లె పట్టణం ధనలక్ష్మి ఫంక్షన్ హాల్ నందు బనగానపల్లె నియోజకవర్గ కార్యకర్తల విస్తృత సమావేశాన్ని నిర్వహించి" బాబు ష్యూరిటీ మోసం గ్యారంటీ" క్యూఆర్ కోడ్ పోస్టర్‌ను విడుదల చేశారు. నియోజవర్గ విస్తృతస్థాయి సమావేశానికి ముఖ్య అతిథులుగా జిల్లా వైయస్సార్ పార్టీ అధ్యక్షుడు కాటసాని రాంభూపాల్ రెడ్డి,జిల్లా పార్టీ పరిశీలకురాలు ఎమ్మెల్సీ కల్పలతా రెడ్డి ,జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి ,రాష్ట్ర వైయస్సార్ పార్టీ రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి కాటసాని ఓబుల్ రెడ్డి , నియోజకవర్గ వైఎస్‌ఆర్ పార్టీ నాయకులు కాటసాని ప్రసాద్ రెడ్డి, చల్ల విగ్నేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలంటు ప్రజలను మోసం చేశారన్నారు.వైయస్సార్ పార్టీ ప్రతి ఒక్క కార్యకర్తగా అండగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ట్రైబల్ సమస్యలపై పోరాటం చేస్తా

రాష్ట్ర మహిళ కార్యదర్శి నల్లగుంట్ల శైలజ..

విశాలాంధ్ర - ఆత్మకూరు టౌన్ : ఏకలవ్య ట్రైబ్స్ ఫెడరేషన్ కేంద్రం కమిటీ ఏర్పాటులో భాగంగా నల్లబోతుల కొండయ్ ఫౌండర్ స్టేట్ ప్రెసిడెంట్ ఆధ్వర్యంలో రాష్ట్ర మహిళ కార్యదర్శి నల్లగుంట్ల శైలజను ఏకలవ్య ప్రగతి ఐక్యవేదిక వ్యవస్థాపకురాలుగా నియమించారు. ఈ సందర్భంగా నల్లగుంట్ల శైలజ మాట్లాడుతూ గిరిజన ఎరుకల అభ్యున్నతికి కృషి చేసి వారి హక్కులు, సంక్షేమం కొరకు కృషి చేస్తారని చెప్పారు. నల్లబోతుల కొండయ్య ఫౌండర్ స్టేట్ ప్రెసిడెంట్ ఏకలవ్య ట్రైబ్స్ ఫెడరేషన్ మాట్లాడుతూ రాష్ట్ర టీమ్ ఆమెకు అన్నీ రకాలుగా సపోర్ట్ చేస్తుందని నల్లగుంట్ల శైలజ ఆంధ్రప్రదేశ్ రాష్టంలో ద్వారా ట్రైబల్ సమస్యలపై ముందుండి పోరాటం చేస్తారని ఆశిస్తూ అలానే ప్రభుత్వం ద్వారా వారికీ రావాల్సిన వెల్ఫేర్ స్కీమ్స్ అర్హులైనవారికీ అందేలా చేసి రాష్ట్ర ట్రైబల్ మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందేలా కృషి చేసి వారి సమస్యలపై అన్నిరకాలుగా అండగా వుంటూ రాష్ట్ర ట్రైబల్ ప్రజల అభివృద్ధకి కృషి చేస్తారని ఆశిస్తున్నాం అని చెప్పారు. ఈ సమావేశంలో రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, మండల నాయకులు పాల్గొన్నారు.

రైతుల సేవలో తరిస్తున్న సొసైటీ : సీఈవో

విశాలాంధ్ర - శిరివెళ్ల : మండల పరిధిలోని బోయలకుంట్ల గ్రామంలో గల ప్రాథమిక వ్యవసాయ పరస్పర రైతు సేవ సహకార సంఘం సొసైటీ ఆధ్వర్యంలో రైతన్నలకు కాంప్లెక్స్ ఎరువులు పంపిణీ చేస్తున్నట్లు సొసైటీ సీఈవో కానాల దస్తగిరి పేర్కొన్నారు. శనివారం బోయలకుంట్ల సొసైటీ పరిధిలోని మహదేవపురం, గుండంపాడు, చెన్నూరు, ఇసుకపల్లి, గంగ వరం, మోత్కులపల్లి, బోయలకుంట్ల తదితర గ్రామాల్లోని రైతులకు డిఏపి, యూరియా ఎరువులు ప్రస్తుతం పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. 20-20-0-13 ఇతర కాంప్లెక్స్ ఎరువులు రైతులకు అవసరమైతే స్టాక్ తెప్పించేందుకు సిద్ధంగా ఉన్నామని అన్నారు. ఖరీఫ్ ప్రారంభమవుతున్న నేపథ్యంలో రైతన్నలు కాంప్లెక్స్ ఎరువుల కోసం ఇబ్బంది పడకూడదు అన్న సదుద్దేశంతో బోయలకుంట్ల సొసైటీ ముందుగానే కాంప్లెక్స్ ఎరువులను దిగుమతి చేసుకొని ఆధార్ కలిగినటువంటి ఒక్కొక్క రైతన్నకు ఐదు బస్తాల డిఏపీ, ఐదు బస్తాల యూరియా పంపిణీ చేస్తున్నామని తెలిపారు. పట్టణాలకు వెళ్లి ట్రాన్స్పోర్ట్ ఖర్చులు భరించి నిరీక్షించకుండా స్థానిక సొసైటీ పరిధిలోని గోదాములో స్టాక్ ఏర్పాటు చేసుకుని కాంప్లెక్స్ ఎరువులు పంపిణీ చేస్తున్నట్లు సీఈఓ దస్తగిరి పేర్కొన్నారు. సొసైటీ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

చౌడేశ్వరి ఉత్సవాలకు రాజారెడ్డికి ఆహ్వానం

విశాలాంధ్ర - బనగానపల్లె : నంద్యాల జిల్లాలో ప్రముఖ శక్తి క్షేత్రమైన నందవరం శ్రీ చౌడేశ్వరి దేవి జయంతి ఉత్సవాలు ఈనెల 24వ తేదీ జరుగుతున్న దృశ్య హాజరుకావాలని శనివారం పట్టణ మాజీ సర్పంచ్ కార్యాలయంలో బిసి రాజారెడ్డిని చౌడేశ్వరి దేవి ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ పివి కుమార్ రెడ్డి, అసిస్టెంట్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు ప్రదీప్ స్వామి, ఆలయ కమిటీ మాజీ సభ్యులు నుసి లక్ష్మిరెడ్డి, కాపులపల్లె సర్పంచ్ తులసి రెడ్డి పాల్గొన్నారు.

వైభవంగా పల్లకి ఉత్సవం

విశాలాంధ్ర - చాగలమర్రి : మండలంలోని మూడురాళ్ళపల్లె గ్రామంలో వెలసిన శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో పల్లకి ఉత్సవం శనివారం అత్యంత వైభవంగా చేసారు. శ్రవణ నక్షత్రం సందర్భంగా ఆలయంలో గ్రామస్థులు,వివిధ గ్రామాలకు చెందిన భక్తులు పెద్ద ఎత్తున చేరి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితులు ఉభయ దాతలు తిప్పసాని ఆనంద్‌కుమార్‌రెడ్డి,తుశార దంపతులచే శ్రీ వెంకటేశ్వర స్వామీ కళ్యాణోత్సవం అత్యంత కమనీయంగా నిర్వహించారు. అనంతరం పల్లకి ఉత్సవం నిర్వహించారు. వచ్చిన భక్తులకు అన్నదానం ఏర్పాటు చేసారు. కార్యక్రమంలో పులి ఓబులరెడ్డి, సుదర్శన్‌రెడ్డి, రామనరసింహారెడ్డి, చంద్ర ఓబులరెడ్డి, నరసింహారెడ్డి, మహేశ్వర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వక్ఫ్ బోర్డు భూముల్లో ముస్లింలకు ఇళ్ల స్థలాలివ్వాలి

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : పట్టణంలో అధికార పార్టీ నాయకుల మధ్య వివాదాస్పదమైన బాలాజీ కాంప్లెక్స్‌లో ఉన్న సర్వేనెంబర్ 2183, 2179లోని వక్ఫ్ బోర్డ్ భూములను అర్హులైన నిరుపేద ముస్లింలకు ఇళ్ల స్థలాలుగా ఇవ్వాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి,ఇన్సాఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎస్.బాబా ఫక్రుద్దీన్, సీపీఐ పట్టణ కార్యదర్శి కె.ప్రసాద్ డిమాండ్ చేశారు. శనివారం సీపీఐ కార్యలయంలో వారు మాట్లాడుతూ నంద్యాల పట్టణంలో గత నెల రోజులుగా అధికార పార్టీ నాయకుల మధ్య వివాదాస్పద వక్ఫ్ బోర్డు భూమిలో సిపిఐ ఆధ్వర్యంలో 2010లో బాలాజీ కాంప్లెక్స్ వద్ద ఉన్న సర్వే నెంబర్లు 2183, 2179లో 4ఎకరాలలో అర్హులైన నిరుపేద ముస్లింలకు ఇళ్ల స్థలాలకై భూ పోరాటం ద్వారా గుడిసెలు వేసుకోవడం జరిగిందని, అప్పటి ముత్తవలి రజాక్ మియా సిపిఐ నాయకులపై కేసు నమోదు చేయడం జరిగిందని, 6సంవత్సరాలు కోర్టుల చుట్టూ తిరిగామని,అప్పటి నంద్యాల ఎమ్మెల్యే, గృహ నిర్మాణశాఖ మంత్రి శిల్ప మోహన్ రెడ్డి ఆప్రాంతంలోనే నిరుపేద ముస్లింలకు ఇళ్ల స్థలాలుగా ఇస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం వక్ఫ్ బోర్డు భూములు బడా పారిశ్రామికవేతలకు కట్టి పెట్టేందుకు అధికారికంగా కుట్ర చేస్తుందని, నంద్యాల పట్టణంలోని వందల ఎకరాలు భూములు, అన్యాక్రాంతమైన వక్ఫ్ బోర్డు భూములను ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు నిరుపేద ముస్లిలందరికి ఇళ్ల స్థలాలు ఇవ్వాలని లేనిపక్షంలో సిపిఐ, ఇన్సాఫ్, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరుపేద ముస్లిం ప్రజలతో తిరిగి భూ పోరాటాలు నిర్వహించి వక్ఫ్ బోర్డు భూములలో గుడిసెలు వేస్తామని వారు హెచ్చరించారు. ఈ సమావేశంలో పట్టణ సహాయ కార్యదర్శి భూముని శ్రీనివాసులు, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి.సోమన్న, ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి డి.శ్రీనివాసులు, సిపిఐ నాయకులు హబీబ్ బేగ్, ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య పట్టణ కన్వీనర్ సుశీలమ్మలు పాల్గొన్నారు.

చాగలమర్రిలో దొంగల హల్‌చల్

- అర్థరాత్రి మైన్‌బజార్‌లో వీరంగం

- మత్తు పదార్థాల ప్రభావమేనా...

విశాలాంధ్ర - చాగలమర్రి : పట్టణంలోని మైన్‌బజార్‌లో శుక్రవారం అర్థరాత్రి కొందరు గుర్తు తెలియని అగంతకులు హల్‌చల్ చేసారు. అందరు నిద్రిస్తున్న సమయంలో అర్ధరాత్రివేళ పట్టణంలోని వ్యాపార సముదాయం ఉండే ప్రదేశంలోని కొన్ని ఇండ్లకు తాళాలు,తలుపులు పగల గొట్టి చోరీ యత్నం చేసారు. పట్టణంలోని పోలీస్ స్టేషన్‌కు కూత వేటు దూరంలో గల బైసాని మురళి దుకాణం,ఆకుల ఇర్షాద్ దుకాణం,సుంకు ఆనంద్,తొమ్మంద్రు గురుప్రసాద్, బింగుమళ్ళ సుదర్శన్ గృహాలకు గల తలుపులు, బీగాలను పగల గొట్టారు. అంతలోనే శబ్దాలు విన్న ఇంట్లోని వారి కేకలు వినపడటంతో అగంతకులు అక్కడి నుంచి పారిపోయారు. ఇదిలా ఉండగా పట్టణంలోని సిసి కెమెరాలు పనిచేయక పోవడం వల్ల ఇలా జరుగుతుందా,యువత గంజాయి,మత్తు పదార్థాలకు బానిసలై ఈ విధంగా హల్‌చల్ చేస్తున్నారా అనే విషయం తెలియాల్సి ఉంది. మైన్‌బజార్‌లోని దుకాణం, గృహాలకు ఒకే రోజు తాళాలు,వాకిల్లు ధ్వంసం చేయడంతో వ్యాపారులు,ప్రజలు భయాందోళనకు గురయ్యారు.ఇది ఇలా ఉండగా ఆకుల ఇర్షాద్ దుకాణంలో తాళాలు పగులగొడుతుండగా అతని సిసి పుటేజిలో దొంగ యెక్క ముఖ చిత్రం పూర్తిస్థాయిలో కనిపిస్తోంది. పోలీసులు దొంగ కోసం గాలిస్తున్నారు.రాత్రి వేళలో నిఘాని పెంచి చోరీకి పాల్పడుతున్న దుండగుల పై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

అభివృద్ధిపై అధికారులు దృష్టి సారించండి : ఫరూక్

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : స్వర్ణాంధ్ర-2047 విజన్ అమలులో భాగంగా నంద్యాల నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్‌లో నిర్దేశించిన లక్ష్యాలను సాధించేందుకు విశేష కృషి చేయాలని రాష్ట్ర మైనార్టీ, న్యాయ, సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మున్సిపల్ కార్యాలయంలో స్వర్ణాంధ్ర-2047 విజన్ అమలులో భాగంగా నంద్యాల నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ అమలుపై నిర్వహించిన సమావేశంలో రాష్ట్ర మైనార్టీ, న్యాయ, సంక్షేమశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర మైనారిటీ, న్యాయ, సంక్షేమశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ స్వర్ణాంధ్ర-2047 విజన్ సాకారానికి రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీకారం చుట్టారన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటైన సంవత్సరంలోనే అభివృద్ధి ఫలితాలు ఏ విధంగా ఉన్నాయో చూస్తున్నామన్నారు. జిల్లా అభివృద్ధి చెందాలంటే అధికారులు, ప్రజలు ప్రజా ప్రతినిధులు భాగస్వామ్యమై గ్రామస్థాయి నుండి పట్టణ స్థాయి వరకు చేయి చేయి కలిపి పనిచేస్తే తప్పకుండా స్వర్ణాంధ్ర-2047 విజన్ సాధ్యమైతుందని తెలిపారు. పేదల బతుకుల్లో వెలుగును నింపేలా పీ4 విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తోందని పీ4 స్ఫూర్తిని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లి పేదలు, ధనికుల మధ్య అంతరాలు తగ్గించేలా పీ4 విధానం అమలు చేయడం జరుగుతుందన్నారు. ఆగస్టు 15వ తేదీ నాటికి 15 లక్షల బంగారు కుటుంబాలను, లక్ష మంది మార్గదర్శులను గుర్తించేలా లక్ష్యంగా పెట్టుకుని ముందుకు వెళుతున్నామని ఈ లక్ష సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. జిల్లాలో గుర్తించిన బంగారు కుటుంబాలను దత్తత తీసుకునే మార్గదర్శుల ఎంపిక పూర్తి చేయాలన్నారు. పేదలకు సాయం చేయడంలో ఎంతో సంతృప్తి ఉంటుందని ఈ విజయాన్ని దృష్టిలో ఉంచుకొని మార్గదర్శకులు బంగారు కుటుంబాలను దత్తత తీసుకునేందుకు ముందుకు రావాలన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ స్వర్ణాంధ్ర-2047 విజన్ అమలులో భాగంగా నంద్యాల నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ లో నిర్దేశించిన లక్ష్యాలను సాధించేందుకు ప్రతి ఒక్కరూ విశేష కృషి చేయాలన్నారు. నంద్యాల నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించి విద్య, వ్యవసాయం, పాడి పరిశ్రమాభివృద్ధి, అలాగే వివిధ రంగాలలో అభివృద్ధి చెందిందుకు తీసుకోవాల్సిన అంశాలపై చర్చించారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్ పర్సన్ మాబునిసా, కమిషనర్ శేషన్న, ఆర్డీవో, తహసీల్దార్, ఎంపిపి ప్రభాకర్ తో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

రాష్ట్రాభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం : ఎమ్మెల్యే

విశాలాంధ్ర - జూపాడుబంగ్లా : కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని నందికొట్కూరు నియోజవర్గ ఎమ్మెల్యే గిత్త జయసూర్య అన్నారు. శనివారం మండలంలోని భాస్కరపురం గ్రామంలో ఎమ్మెల్యే గిత్త జయసూర్య సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొని ప్రజలతో మమేకమై వారితో మాట్లాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మహిళల సంక్షేమం ఆర్థికాభివృద్ధికి ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారన్నారు. ఉచితంగా సంవత్సరానికి మూడుగ్యాస్ సిలిండర్లు అందజేసి వారి ఆర్థిక భారాన్ని తగ్గించారన్నారు. కుటుంబంలో ఎంతమంది పిల్లలు బడికి వెళ్తే వారందరికీ రూ. 15వేలు వారి తల్లుల అకౌంట్లో జమ చేయడం జరిగిందన్నారు. గత వైసిపి ప్రభుత్వంలో రాష్ట్రాన్ని దోచుకొని అధోగతి పాలు చేశారనివారు విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే చంద్రబాబు నాయుడు ప్రజలకు మెరుగైన పాలన అందిస్తున్నారన్నారు. రైతులకు త్వరలో అన్నదాత సుఖీభవ ఇవ్వబోతున్నామన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఆగస్టు నెలలో అమలు చేయబోతున్నట్లు ఆయన తెలిపారు. గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వం ద్వారా ప్రజలకు అందించే సంక్షేమ పథకాలను గురించి వారికి వివరించి కరపత్రాలను పంపిణీ చేశారు. గ్రామంలో ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని వాటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ ఉసేనయ్య, రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ కడియం వెంకటేశ్వర్లు యాదవ్, నందికొట్కూర్ మార్కెట్ యార్డ్ చైర్మన్ వీరం ప్రసాద్ రెడ్డి,టీడీపీ మండల కన్వీనర్ గుండ్రెడ్డి మోహన్ రెడ్డి, క్లస్టర్ ఇంచార్జి గిరీశ్వర్ రెడ్డి, పగిడాల మండల కన్వీనర్ పలుచాన్ని మహేశ్వర్ రెడ్డి, రమణారెడ్డి రవికాంత్, రవి కుమార్ యాదవ్, సంజన, పికిలి శ్రీనివాసులు, వేణుగోపాల్ రెడ్డి, మహిళ నాయకురాలు ప్రసన్నలక్ష్మి, టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరు పాల్గొన్నారు.

తల్లికి వందనం దేశంలోనే చరిత్రాత్మకం

విశాలాంధ్ర - శిరివెళ్ల: మండల పరిధిలోని గంగవరం గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో తెలుగు గంగ ప్రాజెక్టు చైర్మన్ చెన్నారెడ్డి గారి సంజీవ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఏడాది కాలంలోనే ప్రవేశపెట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను చైర్మన్ సంజీవ కుమార్ రెడ్డి వివరించారు. ఈ సందర్భంగా చెన్నా రెడ్డి గారి సంజీవకుమార్ రెడ్డి మాట్లాడుతూ తల్లికి వందనం పథకం దేశంలోనే చరిత్రాత్మకం సంక్షేమ పథకం అని అన్నారు. కుటుంబంలో ఎంతమంది చిన్నారులు విద్యార్థులు చదువుకుంటే అంతమందికి తల్లికి వందనం పథకం వర్తింపజేయడం గర్వించదగ్గ విషయమని అది ఒక నారా చంద్రబాబునాయుడు గారికి సాధ్యం అయ్యిందని సంజీవ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందిస్తూ త్వరలో ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం ప్రవేశపెడుతూ అన్నదాతలకు సైతం అన్నదాత సుఖీభవ పథకాన్ని త్వరలో రైతుల ఖాతాలలో చంద్రన్న కూటమి ప్రభుత్వం జమ చేయనున్నదని ప్రాజెక్టు చైర్మన్ పేర్కొన్నారు సుపరిపాలనలొ తొలి అడుగు కార్యక్రమం ద్వారా ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు అధికారులు ప్రజలవద్దకు వెళ్లి వారి సమస్యలు తెలుసుకునే కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ చెన్నారెడ్డి గారి శివ లక్ష్మమ్మ గ్రామపంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యులు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఆల్ ఇండియా ఐడియల్ టీచర్స్ అసోసియేషన్ జిల్లా కమిటీ ఎంపిక

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : ఆల్ ఇండియా ఐడియల్ టీచర్స్ అసోసియేషన్ జిల్లా ఎన్నికలలో నంద్యాల జిల్లా అధ్యక్షులుగా మహమ్మద్ సలీం, జిల్లా ప్రధాన కార్యదర్శిగా వి.మహమ్మద్ ఇర్ఫాన్‌లు ఎంపికయ్యారు. అలాగేజిల్లా ట్రెజరర్‌గా అబ్దుల్ రహీం, జిల్లా ఉపాధ్యక్షులుగా షుకుర్,జిల్లా జాయింట్ సెక్రటరీగా కరిముల్లా, ఎగ్జిక్యూటివ్ బాడీ మెంబర్లుగా హుస్సేన్, జాకీర్, షోయబుజమాలను మౌఖిక ఓటింగ్ సిస్టం ద్వారా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు సలీమ్ మాట్లాడుతూ వెలుగోడు, బనగానపల్లె, నందికొట్కూరు, నంద్యాల యూనిట్లు పాల్గొన్నాయని, ఎన్నికల నిర్వాహణాధికారిగా రాష్ట్ర అధ్యక్షులు చాంద్ బాషా, అబ్జర్వర్ గా సెక్రటరీ నజీర్ అహ్మద్‌లు పాల్గొన్నట్లు తెలిపారు. ఎన్నికల అనంతరం ఎగ్జిక్యూటివ్ కమిటీ జిల్లా వ్యాప్తంగా ఐటా యూనిట్ల బలోపేతానికి కృషి చేయాలని, ఎడ్యుకేషన్ విత్ క్వాలిటీ అండ్ వాల్యూస్ మోటోతో ఉపాధ్యాయులు విద్యార్థులలో విలువలతో కూడిన గుణాత్మక విద్యతను మంచి సమాజ నిర్మాణంలో ఐట తన వంతు పాత్రను పోషించేలా తమ వంతు కృషి చేస్థామన్నారు.

దళిత కుటుంబంపై దుశ్చర్య

- ▶▶ఇంటి షెట్టర్ ముందు వాహనాలు నిలిపి అడ్డగింత
- ▶▶ఇంతజరిగినా.. రాత్రి వరకు స్పందించని పోలీసులు

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల: మండలంలోని కలవటాల గ్రామంలో దళిత కుటుంబంపై అదే గ్రామానికి చెందిన కొందరు శనివారం దుశ్చర్యకు పాల్పడ్డారు. దీంతో దళిత కుటుంబ సభ్యులు తీవ్ర భయాందోళనతో వణికిపోయారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడానికి వచ్చిన బాధితులు విలేకరులతో మాట్లాడారు. వారి వివరాల మేరకు వంకర శీను, అతని భార్య నిర్మల గ్రామంలోని ప్రధాన రహదారి పక్కన నివాసం ఉంటున్నారు. గ్రామంలోని ఓ వ్యక్తి నుండి నిర్మల 2022 సంవత్సరంలో ఐదు సెంట్ల స్థలాన్ని రూ. 75 వేలకు కొన్ని ఇంటిని నిర్మించుకున్నారు. స్థల వివాదం కోర్టులో ఉన్నప్పటికీ అదే గ్రామానికి చెందిన గాండ్ల పుల్లయ్య అతని కుమారుడు నాగశేషు ఇంటి వద్ద రెండు పెద్ద కోత మిషన్ల వాహనాలను తీసుకు వచ్చి ఇంటి తలుపులకు ఎదురుగా బయటకి రాకుండా శనివారం ఉదయం నిలిపారన్నారు. దీంతో తాము ఇంటి నుండి బయటకు రాలేక తీవ్ర ఇబ్బందులు పడి ఏదో విధంగా ఇంటి నుండి బయటపడి స్థానిక పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఉదయమే సంఘటన గురించి పోలీసులకు తెలిపామన్నారు. భయాందోళనతో ఉదయం నుండి సాయంత్రం వరకు కొలిమిగుండ్లలోనే ఉండిపోయాయమన్నారు. సాయంత్రం మరోసారి పోలీసులకు ఫిర్యాదు చేశామని అప్పుడు పోలీసులు ఫిర్యాదు స్వీకరించారన్నారు. తమ ఇంటి షెట్టర్ (తలుపులు)కు అడ్డంగా నిలిపించిన రెండు కోత మిషన్ల వాహనాలను తొలగించి న్యాయం చేయాలని వారు కోరారు.

రాయమార్పూరంలో ఉచిత కంటి వైద్య శిబిరం

విశాలాంధ్ర - నంద్యాల రూరల్ : నంద్యాల మండల పరిధిలోని రాయమార్పురం గ్రామంలో ఏసు కృప మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో శనివారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా అందనఓ ఏసన్న మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని యేసు కృప మినిస్ట్రీస్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. రానున్న రోజుల్లో ఏసుప్రభుని ట్రస్ట్ ఆధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ నిరక్షరాస్తులైన గ్రామీణ ప్రాంత ప్రజలను చైతన్యవంతులను చేయడమే లక్ష్యంగా ఈ ఉచిత వైద్య సేవలో కంటి పరీక్షలు కంటికి సంబంధించిన వైద్యాన్ని డాక్టర్ పాబ్బతి విజయ మోహన్ అందించారు.డాక్టర్ గద్దం మనోజ్ కుమార్ చెవి ముక్కు సమస్యలపై వైద్య నిపుణులు డాక్టర్ రత్నాకర్ రోగులను పరీక్షించి సరైన చికిత్స అందించారు. రాయమాల్పురం గ్రామీణ ప్రాంత ప్రజలు కులమత భేదము లేకుండా అందరు సద్వినియోగం చేసుకున్నారు. ఉచిత వైద్య శిబిరంలో అవసరమైన వారికి కళ్ళజోడు, చెవిటి మిషన్ పంపించేస్తామన్నారు. అనంతరం అవసరమైన వారికి కంటి ఆపరేషన్ కూడా ఉచితంగా అందజేశారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

విశాలాంధ్ర కర్నూలు
www.visalaandhra.com
కర్నూలు, ఆదివారం 13, జూలై 2025

విశ్వజనీయమైంది విజ్ఞానం : మాజీ ప్రొఫెసర్

విశాలాంధ్ర - కర్నూలు వైద్యశాల: విజ్ఞానం విశ్వజనీయ మైంది విజ్ఞాన చింతన పరిశోధకులు మాజీ ప్రొఫెసర్ దేవ రాజు మహారాజు అన్నారు. సుందరయ్య విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో నగరంలోని స్థానిక డీఎస్ కళ్యాణ మండపంలో నిర్వహించిన విద్యారంగం వైజ్ఞానిక దృక్పథం సదస్సుకు ఆయన ముఖ్య వక్తగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజ అభివృద్ధికి సైన్సు ఎంతో తోడ్పాటు నిస్తుందన్నారు. సైన్సు వాస్తవాలకు అద్దం పడుతుందన్నారు. దీనివల్ల ప్రజలకు విజ్ఞానం బలమైన కృషి సామర్థ్యాన్ని శ్రమైక జీవన సౌందర్యాన్ని గౌరవించే పద్ధతులను పెంపొం దిస్తుందన్నారు. దీని కారణంగా మనిషికి అవసరాలను పనులను సరళతరం చేసి మరింత అందుబాటులోకి తెస్తుందన్నారు. ప్రజలు ఎప్పుడు నిజాల్ని మార్చలేరని, తాత్కాలికంగా నిజాల్ని కప్పి పెట్టినప్పటికీ నిజమే చివరికి ప్రజల్ని మారుస్తుందన్నారు. సైన్స్ కారణంగా కాలుష్యం కావడం లేదని, మత తత్వం వల్ల సమాజం తీవ్ర స్థాయిలో కలుషితమవుతుందన్నారు. సమాజంలో దేవుడు దయ్యాల పేరిట మూఢనమ్మకాలు విస్తృతమవుతున్నాయని అన్నారు. మతానికి సైన్సు ఉనికిగా మారిందన్నారు. అందుకు ఆయా మత సంస్థలు వాడుతున్న విజ్ఞాన సాంకేతిక వస్తువులే నిదర్శనమన్నారు. మనిషికి మించిన అతీత శక్తి మరొకటి లేదన్నారు. మనిషి కేంద్రంగా అభివృద్ధి సాగాలన్నారు. సైన్సు మనిషి జీవిన్న వేగాన్ని ఆయువు ప్రమాణాలను పెంచిందన్నారు. ప్రతి మానవుడు విశ్వ నరుడేనని అన్నారు. మానవుల్లో అంతరాలు లేవన్నారు.సత్యాన్ని సత్యంగా అసత్యాన్ని అసత్యంగా చూసినప్పుడే సమాజంలో విజ్ఞానానికి బలం చేపడుతుందన్నారు. సైన్సును మతోన్మాద శక్తులు కార్పొరేట్ శక్తులు స్వార్థం కోసం వినియోగించడం దుర్మార్గమన్నారు. సైన్సు టెక్నాలజీ సామాన్యులు అందరి దరికి చేరాలన్నారు. యూటీఎఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు సురేష్ కుమార్ సాహితీ స్రవంతి రాష్ట్ర అధ్యక్షులు మోహన్, సాహితీ స్రవంతి రాష్ట్ర కార్యదర్శి జంధ్యాల రఘుబాబు, ఉర్దూ యూనివర్సిటీ డీన్ అక్తర్ భాను పాల్గొన్నారు.

కేజీబీవీలో సీటు రాక పొలం పనుల్లో బాలికలు

విశాలాంధ్ర -హొళగుంద: కస్తూర్బా గాంధీ గురుకుల బాలిక పాఠశాలలో ఆరో తరగతి ప్రవేశానికి సీటు దొరక్క పార్వతి, సరస్వతీ అనే విద్యార్థులు పొలం పనులకు వెళుతున్నారు. విద్యార్థుల తల్లిదండ్రులకు ఎలాంటి ఆస్తుపాస్తులు లేకపోవడంతో కూలీపనే దిక్కుగా కుటుంబం జీవిస్తోంది. బాలికల చదువు కోసం కేజీబీవీ పాఠశాలలో చేర్పించడానికి ప్రయత్నిస్తే స్పెషల్ ఆఫీసర్స్ సీట్లు భర్తీ అయ్యాయని, సీట్లు లేవంటూ వెనక్కు పంపించడంతో విద్యార్థినిలు నిరాశతో ట్రంకు పెట్టెలు నెత్తిన పెట్టుకొని ఇంటికి తిరిగి వెళ్లారు. టీడీపీ నాయకుడు లింగంపల్లి శేషగిరి మాట్లాడుతూ లింగంపల్లి పాఠశాలలో విద్యార్థులు ఐదో తరగతి వరకు చదువుకున్నారని, ఉన్నత చదువు కోసం హెబ్బటంకి వెళ్లాలని, అయితే విద్యార్థుల తల్లిదండ్రుల ఆర్థిక పరిస్థితి బాగా లేనందున పిల్లలను ఆటో ద్వారా చదివించడానికి వెనుకంజ వేశారని అన్నారు. కస్తూరిబా గాంధీ పాఠశాలలో చేర్పిస్తే విద్యార్థుల భవిష్యత్తు బాగుంటుందని, విద్యార్థులు చదువుకు ఆసక్తిగా ఉన్నారని, మంచి ప్రతిభ గల విద్యార్థులని ఇలాంటి విద్యార్థులు చదువుకు దూరం అయితే ఎలా అంటూ ఆందోళన చెందారు. పాఠశాలలో చదవాల్సిన విద్యార్థులు పత్తి పొలాల్లో కూలి పని చేయడం పట్ల తల్లిదండ్రులతోపాటు చుట్టుపక్కలి కుటుంబాల వారు ఆవేదనకు గురయ్యారు. జిల్లా కలెక్టర్, డీఈఓ, జిల్లా కలెక్టర్లు చర్యలు తీసుకొని, విద్యార్థులకు కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో సీట్లు ఇప్పించి, బాలికల చదువు కొనసాగించాలని తల్లిదండ్రులు, గ్రామస్థులు, కూటమి నాయకులు విజ్ఞప్తి చేశారు.

సీటు వస్తే చదువుకోవాలని ఉంది - పార్వతి: మాది పేద కుటుంబం. మా అమ్మ, నాన్నలు కూలీ పని చేస్తేనే మాకు అన్నం. మమ్మల్ని వారు చదివించలేరు. కస్తూర్బా పాఠశాలలో సీటు వస్తే చదువు కోవాలని ఉంది.

కూలీ పనులు చేయలేక పోతున్నాం - సర్వస్వతి : సీటు రానందున మా అమ్మొళ్లు కూలీ పనులకు పిలుచుకుపోతున్నాం. ఈ పనులు చేయలేక పోతున్నాం. చదువు కోవాలని ఉంది.

అతిగా మద్యం సేవించి వ్యక్తి మృతి

విశాలాంధ్ర -హొళగుంద: మండలంలోని వందవాగాలి ఎల్లెల్సీ కాలువ లైనింగ్ పనుల కోసం వచ్చిన గుంజ రాంబాబు (55) అతిగా మద్యం సేవించి మృతి చెందినట్లు హెడ్ కానిస్టేబుల్ లక్ష్మీరాం నాయక్ శనివారం తెలిపారు. మృతుడు రాంబాబు ఈనెల 10న ఎల్లెల్సీ లైనింగ్ పనుల కోసం కంభం జిల్లా సత్తుపల్లి నుండి వచ్చాడని, అతిగా మద్యం సేవించి కోమలోకి వెళాకలదేజ బంధువులు ఆసుపత్రికి తరలించగా మార్గమధ్యంలో మృతి చెందాడని అన్నారు. పదేళ్ల నుండి భార్యతో విడిపోయాడని, కొడుకు, కూతురు ఉన్నట్లు తెలిపారు. మృతుడి మేనల్లుడు మైనారాం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని, దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. పోస్టుమార్టం నిర్వహించి, బంధువులకు మృతదేహాన్ని అప్పగించామని తెలిపారు.

ప్రమాదాల నియంత్రణే లక్ష్యం : రేంజ్ డీఐజీ

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : ప్రతి శనివారం రోడ్డు భద్రత పై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని పోలీసు అధికారులకు కర్నూలు రేంజ్ డిఐజి డాక్టర్ కోయ ప్రవీణ్, ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాలు జారీ చేశారు. వాహనదారులు రహదారి భద్రత నియమాలు పాటిస్తే రోడ్డు ప్రమాదాల నివారణ సాధ్యమవుతుందని తెలిపారు. ఈ సంధర్భంగా ఈ రోజు జిల్లా వ్యాప్తంగా ఉన్న ఆయా పోలీసుస్టేషన్ పరిధులలో జిల్లా పోలీసు అధికారులు ప్రజలకు రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనలపై సమావేశాలు నిర్వహించి, అవగాహన కల్పించారు. మైనర్లు వాహనాలు నడపకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ద్విచక్ర వాహనాలు నడిపే వారు తప్పనిసరిగా హెల్మెట్లు ధరించాలని, ఓవర్ స్పీడ్, ఓవర్ లోడ్‌తో వాహనాలు వెళ్ళకుండా, డ్రంకెన్ డ్రైవ్ చేయరాదని తదితర రోడ్డు భద్రత ప్రాముఖ్యతలపై ప్రజలకు అవగాహన కల్పించారు.

నీటి కుంటలో తేలిన మృతదేహం

విశాలాంధ్ర -హొళగుంద: హెబ్బటం, కురుకుంద గ్రామ మధ్యలో రంగప్ప పొలంలోని నీటి కుంటలో శనివారం మృతదేహం కనిపించింది. దీంతో పోలీసులకు సమాచారం ఇచ్చారు. హెడ్ కానిస్టేబుల్, పోలీస్ కానిస్టేబుల్ వెళ్లి మృతదేహాన్ని బయటకు తీసి పంచనామా నిర్వహించి, పోస్టుమార్టం కోసం ఆదోని ఆసుపత్రికి తరలించారు. వీఆర్వో లక్ష్మీనారాయణ రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని హెడ్ కానిస్టేబుల్ లక్ష్మీ రామ్ నాయక్ తెలిపారు. 30 ఏళ్ల వయసున్న యువకుడిగా గుర్తించామని, చేతిపై అమ్మ, డీకే అని పచ్చబొట్లు ఉన్నాయని తెలిపారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

విశాలాంధ్ర - ఆలూరు: ఆస్పరి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాల 20052-006 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదివిన విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. జేఆర్‌జే ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనానికి సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన వారంతా 20 ఏళ్ల తర్వాత ఒకే వేదికపై కలుసుకోవడంతో వారి ఆనందాలకు అవధులు లేకుండా పోయాయి. ఒకరికొకరు యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. అపురూప క్షణాలను సెల్‌ఫోన్‌లో బందించుకున్నారు. అనంతరం నాడు తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను శాలువాలతో సత్కరించి, జ్ఞాపికలను అందించి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మాధవ స్వామి, ఉపాధ్యాయులు మబు సుభాని, వెంకట రమణ, ఈరమ్మ, మాణిక్యమ్మ, శ్రీదేవి, రమాదేవి, మాణిక్యమ్మ, శ్రీనివాసులు, గిరి స్వామి, పూర్వ విద్యార్థులు చామండేశ్వరి, రేణుక దేవి, లత, రాధా, మమత, మంజుల, రేష్మ, సోనియా బేగం, రమ్య కృష్ణ, మాణిక్యమ్మ, చిన్న రంగస్వామి, రాజశేఖర్, చాంద్ బాషా, మునిస్వామి, లోక్నాథ్, చిన్న సోమన్న, మల్లి, వందికోన బాలరాజ్, మహానంది, పాండు, తిప్పన్న, పాల్గొన్నారు.

ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయాల్సిందే..

సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ

విశాలాంధ్ర-పత్తికొండ: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాల్సిందేనని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ డిమాండ్ చేశారు. శనివారం పత్తికొండలో సీపీఐ 14వ నియోజకవర్గ మహాసభలు ఘనంగా నిర్వహించారు. మహాసభలకు ముఖ్య అతిథులుగా సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి.రామ చంద్రయ్య, జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆవుల శేఖర్, నక్కి లెనిన్ బాబులు హాజరయ్యారు. పార్టీ శ్రేణులు ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్ నుండి నాలుగు స్తంభాల మండపం వరకు భారీ ప్రజా ప్రదర్శన చేపట్టి, బహిరంగ సభ నిర్వహించారు. ఈ బహిరంగ సభకు సీపీఐ మండల కార్యదర్శి డి. రాజా సాహెబ్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా కె.రామకృష్ణ మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ప్రతిపక్షంలో ఉంటే ప్రాజెక్టులు పూర్తిచేయాలని మాట్లాడుతారు, అధికారంలోకి వస్తే ప్రాజెక్టుల గురించి ఏమాత్రం మాట్లాడరని విమర్శించారు. రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులకు నిధులు కేటాయించి, యుద్ధ ప్రాతిపదికన పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు. డబుల్ ఇంజన్ సర్కార్ అని చెబుతున్న చంద్రబాబు రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టుతున్నారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి ఏడాది పూర్తయినా ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయాల్సిందేనని డిమాండ్ చేశారు. వైసీపీ పాలనలో సోలార్ ప్రాజెక్ట్ ఒప్పందం, విద్యుత్ స్మార్ట్ మీటర్లు బిగించే విధానాన్ని అప్పటి ప్రతిపక్ష నేత చంద్రబాబు, ఆయన తనయుడు లోకేష్ తీవ్రంగా వ్యతిరేకించి, స్మార్ట్ మీటర్లు బిగిస్తే ధ్వంసం చేస్తామని మాయ మాటలు చెప్పి, అధికారంలోకి వచ్చాక మాట మార్చి స్మార్ట్ మీటర్లు బిగించేందుకు పూనుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి.రామ చంద్రయ్య మాట్లాడుతూ రైతులు పండించిన పంటలకు కనీస మద్దతు ధరకు చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. హంద్రీనీవా ప్రధాన కాలువ ద్వారా జిల్లాలోని 106 చెరువులకు నీళ్లు నింపాలన్నారు. సీపీఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య మాట్లాడుతూ జిల్లా అభివృద్ధికి రూ.10 వేల కోట్లు నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. జిల్లాలో పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేయాలన్నారు.

ఆకట్టుకున్న ప్రజా ప్రదర్శన: సీపీఐ 14వ నియోజకవర్గ మహాసభల సందర్భంగా పట్టణ పురవీధుల గుండా చేపట్టిన భారీ ప్రజా ప్రదర్శన ప్రజలను ఆకట్టుకుంది. ప్రదర్శన ముందు భాగంలో గొరవయ్యల నృత్య ప్రదర్శన, గిరిజన మహిళల ప్రదర్శన, మహిళల కోలాటం, చిన్నారుల వేషధారణలు, డప్పు కళాకారులు, తప్పెట కళాకారుల ప్రదర్శన, ప్రజానాట్య మండలి గేయాలు ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నబీరసూల్, మద్దిలేటి శెట్టి, కారుమంచి, రంగన్న, భాస్కర్ యాదవ్, విరుపాక్షి, ఐదు మండలాల కార్యదర్శులు డి.రాజా సాహెబ్, సుల్తాన్, నాగరాజు, కృష్ణ, ఖలీల్, జిల్లా సమితి సభ్యులు గురుదాస్, కారన్న, తిమ్మయ్య, సురేంద్ర కుమార్, కృష్ణయ్య, పెద్ద ఈరన్న, రవి మోహన్, ప్రజా సంఘాల నాయకులు నెట్టికంటయ్య, రంగన్న, ముని, శాఖా కార్యదర్శులు, పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

విలేకరులపై దురుసుగా ప్రవర్తించిన ఏపీఎం

విశాలాంధ్ర - హొళగుంద: హొళగుంద వెలుగు ఏపీఎం సూర్య ప్రకాష్ శనివారం విలేకరులపై దురుసుగా ప్రవర్తించారు. మార్లమడికిలో పొదుపు మహిళలు కట్టాల్సిన బకాయి అదనంగా మూడు నెలలు ఈఎంఐ ద్వారా బకాయి ఎలా కట్టించుకున్నారని వివరాల కోసం విలేకరులు వెలుగుకార్యాలయానికి వెళ్లారు. ఏబీఎన్ సూర్య ప్రకాష్‌తో విలేకరులు పొదుపు లక్ష్మి మహిళలు అదనంగా ఈఎంఐ డబ్బులు కట్టారని, వాటిపై ఏమైనా చర్యలు తీసుకున్నారని అడిగారు. అందుకు సరైన సమాధానం ఇవ్వాల్సిన ఏబీఎన్ వారు నాకు ఫిర్యాదు చెయ్యలేదని, మీరు ఫిర్యాదిస్తే చర్యలు తీసుకుంటానని వెటకారంగా మాట్లాడారు. విలేకరులకు మర్యాద ఇవ్వకుండా గట్టిగా మాట్లాడారు. వివరాల కోసం వెళ్లిన విలేకరులకు ఏపీఎం ప్రవర్తించిన తీరుతో విస్తుపోయారు. సార్ వివరాలు కోసం వచ్చాము, వివరాలు ఇవ్వండి అని అడిగితే, ఏమి రాసుకుంటారో రాసుకోండి అంటూ చిందులు తొక్కారు. ఏపీఎం సూర్యప్రకాష్‌పై చర్యలు తీసుకొని, కఠినంగా శిక్షించాలని ఏపీయూడబ్ల్యూజే సంఘం నాయకులు డిమాండ్ చేశారు.

నూతన కమిటీ ఎన్నిక

విశాలాంధ్ర-ఆలూరు: నియోజవర్గ సీపీఐ 12వ మహాసభలు సందర్భంగా ఆలూరు మండలంలో సీపీఐ నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఆలూరు మండల కార్యదర్శిగా వి.రామాంజనేయులు, మండలం సహాయ కార్యదర్శిగా ఎస్.ఎస్. బాషతోపాటు మరో 15 మంది మండల కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఎన్నికవ్వడం పట్ల వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కె.భూపేష్, ఏఐటీయూసీ కార్యదర్శి వి.రంగన్న, సిద్దేశ్వర కాలనీ శాఖ కార్యదర్శి సిద్ధిలింగ, మండల కమిటీ సభ్యులు రాజు, శివప్ప, హర్షం వ్యక్తం చేశారు రామాంజనేయులు, బాషలు హర్షం వ్యక్తం చేశారు.

మండల కార్యదర్శిగా ఏకగ్రీవంగా బి.మారప్ప ఎన్నిక

విశాలాంధ్ర - హొళగుంద: సీపీఐ ఆలూరు తాలూకా 12వ మహాసభలు సందర్భంగా సీపీఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య సమక్షంలో పార్టీ హొళగుంద మండల కార్యదర్శిగా పెద్దహ్యాట బి.మారెప్పను రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల సహాయ కార్యదర్శి కె.రంగన్న ఎన్నికయ్యారు. నూతన సీపీఐ మండల కార్యదర్శి పెద్దహేట మారెప్ప మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార కోసం పార్టీ ఎల్లప్పుడూ పోరాడుతుందన్నారు. మండల సమస్యలను అధికారులకు దృష్టికి తీసుకో వెళ్లి పరిష్కరిస్తానని సీపీఐ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. కార్యక్రమంలో రైతు సంఘం మండల కార్యదర్శి ఎస్.కృష్ణయ్య, వెంకన్న, నూర్‌బాష, మస్తాన్‌వలి, యూసుఫ్, మహిళ సంఘం అధ్యక్షులు జాయిదమ్మ, భూలక్ష్మి, వనజమ్మ, బసమ్మ, ఖాజా, ముని, పాల్గొన్నారు.

25,245 మెట్రిక్ టన్నుల యూరియ నిల్వలు

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : జిల్లాలో 25,245 మెట్రిక్ టన్నుల యూరియా ఎరువులు నిల్వలు ఉన్నాయని జిల్లా వ్యవసాయ అధికారి పీఎల్ వరలక్ష్మీ ఓ ప్రకటనలో తెలిపారు. యూరియా 8330 మెట్రిక్ టన్నులు, డీఎపీ 1967 మెట్రిక్ లన్నులు, ఎంఓపీ 1095 మెట్రిక్ టన్నులు, కాంప్లెక్ ఎరువులు 12793 మెట్రిక్ టన్నులు ఇతరములు 655 మెట్రిక్ టన్నులు ఇతర ఎరువులు అందుబాటులో ఉన్నాయన్నారు. ఇందులో యూరియ నిల్వాలు ఏపీ మార్క్‌ఫెడ్ వద్ద 2654 మెట్రిక్ టన్నులు, డీలర్ల వద్ద 3046 మెట్రిక్ టన్నులు, కంపెనీ గోదాముల్లో 641 మెట్రిక్ టన్నులు, హొల్‌సెల్ దుఖానం వద్ద 1949 మెట్రిక్ టన్నులు ఉన్నాయి, మార్క్‌ఫెడ్ ద్వారా రైతుసేవా కేంద్రాలకు 3245.5 మెట్రిక్ టన్నుల సరఫరా చేయడం జరిగిందని తెలిపారు. సహకార కేంద్రాలకు 1196 మెట్రిక్ టన్నులు, జిల్లా సహకారా మార్కెటింగ్ సొసైటీలకు 1035 మెట్రిక్ టన్నుల యూరియా పొందుపరచడం జరిగిందన్నారు. మరో రెండ్రోజుల్లో 3700 మెట్రిక్ టన్నుల ఎరువులు జిల్లాకు వచ్చే అవకాశం ఉందన్నారు.

పల్లెనిద్ర నిర్వహిస్తున్న జిల్లా పోలీసులు

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు: సమస్యాత్మక గ్రామాలలో జిల్లా వ్యాప్తంగా ప్రతి రోజు ఆరు గ్రామాల్లో రాత్రి బస (పల్లె నిద్ర) కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. జిల్లా ఎస్పీ విక్రాంత్‌పాటిల్ ఆదేశాలతో గ్రామస్తులతో మాట్లాడి గ్రామాల్లోని పరిస్థితులపై ఆరా తీస్తున్నారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తుల పట్ల కఠిన చర్యలు తీసుకుంటామని, ఎవరైనా గొడవలకు పాల్పడినా, అసాంఘిక కార్యకలాపాల జోలికెళ్లినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తున్నారు. డబ్బులు ఇస్తే ఉద్యోగం ఇప్పిస్తామని చెప్పే దళారుల మాటలు నమ్మకూడదన్నారు. మహిళలు, బాలబాలికల పై జరిగే నేరాల గురించి, సైబర్ మోసాల బారిన పడకూడదని, అపరిచిత కాల్స్, లింకులు క్లిక్ చేయరాదని, బ్యాంకు ఖాతాల ఓటిపిలు ఎవరికి చెప్పకూడదని, రోడ్డు ప్రమాదాల గురించి ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. ఎవరైనా సైబర్ నేరాల బారిన పడితే 1930కి కాల్ చేసి సమాచారం అందించాలని ప్రజలకు అవగాహన చేస్తున్నారు. ద్విచక్ర వాహనం నడిపే సమయంలో ప్రతి ఒక్కరు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని అవగాహన చేస్తున్నారు. యువత చెడు వ్యాసనాలకు లోను కాకుండా కుటుంబాలకు తోడుగా ఉండాలని తెలియజేస్తున్నారు. ఈ కార్యక్రమాలలో పోలీసు అధికారులు, గ్రామాలలోని ప్రజలు యువత, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

విశాలాంధ్ర - కర్నూలు సిటీ : నగరంలో వివిధ దశల్లో ఉన్న అభివృద్ధి పనులను వేగవంతం చేసి, త్వరితగతిన పూర్తి చేయాలని నగరపాలక కమిషనర్ పి.విశ్వనాథ్ అధికారులను ఆదేశించారు. శనివారం ఆయన పలు ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులు, ఐదో శానిటేషన్ డివిజన్ కార్యాలయం, గడియారం ఆసుపత్రి, పాత తుంగభద్ర పంప్ హౌస్, వాహనాల మరమ్మత్తుల షెడ్, గార్గేయపురం డంప్ యార్డులో బయోమైనింగ్, శునకాల సంతాన నియంత్రణ కేంద్రాన్ని పరిశీలించారు. ఆయా పనులను ఏయే దశలో ఉన్నాయని, వాటి పురోగతిపై ఆరా తీశారు. పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పురోగతిలో ఉన్న పనులను పూర్తి చేసేందుకు అవసరమైన చర్యలు త్వరితగతిన తీసుకోవాలని, అభివృద్ధి పనుల్లో జాప్యం తగదని సూచించారు. పారిశుద్ధ్యానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, తాగునీటి సరఫరా మెరుగుపరిచేందుకు చర్యలు చేపట్టాలన్నారు. గడియారం ఆసుపత్రి ఆధునికీకరణ పనులు, బయో మైనింగ్, శునకాల సంతాన నియంత్రణ ఆపరేషన్లు మరింత వేగవంతం చేయాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్జీవి కృష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీష్ రెడ్డి, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డిలు పాల్గొన్నారు.

టీడీపీతోనే రాష్ట్రాభివృద్ధి : ఎమ్మెల్యే

విశాలాంధ్ర - సి.బెళగల్: రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తోనే రాష్ట్ర అభివృద్ధి జరుగుతుందని కోడు మూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి అన్నారు. శనివారం మండల పరిధిలోని బూరన్‌దొడ్డి గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు అనే కార్యక్రమంలో భాగంగా కార్యక్రమానికి కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి గ్రామంలో డోర్ టు డోర్ తిరిగి కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. గ్రామంలో కార్యక్రమాన్ని ముగించుకొని తిరిగి వస్తున్న ఎమ్మెల్యేకు బెలగల్ చెరువు దగ్గర ఉన్న చేపలు పట్టేవారు, వారి సమస్యలను తెలియ చెప్పడానికి ఎమ్మెల్యేను చెరువు దగ్గరనే ఆపి, వాళ్ల సమస్యలను ఎమ్మెల్యేకు ఎంపీటీసీ వీరన్న గౌడ్ చాలా కుటుంబాలు ఈ చెరువుపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారని, వీరితోపాటు చుట్టుపక్కలి సుమారు పది గ్రామాల రైతుల బావులు, బోర్లకు నీటి ఊటలు పెరిగే అవకాశం ఉందని, ఈ చెరువుకు నీటిని విడుదల చేయించాలని ఎంపీటీసీ వీరన్న గౌడ్ కోరారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే అక్కడ నుండే వెంటనే ఎస్సీకి ఫోన్ చేసి చెరువుకు నీళ్లు వదిలి చేపలు పట్టే వాళ్ళకు న్యాయం చేయాలని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో బోయ చంద్రశేఖర్, కొత్తకోట హరి, ఆ గ్రామ టీడీపీ నాయకులు కడియాల శరత్ పాల్గొన్నారు.

సుపరిపాలన చంద్రబాబుతోనే సాధ్యం

విశాలాంధ్ర - ఆస్పరి : సుపరిపాలన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తోనే సాధ్యమని ఆలూరు టీడీపీ ఇంచార్జీ వీరభద్ర గౌడ్ అన్నారు. సుపరి పాలనలో తొలి అడుగు కార్య క్రమంలో భాగంగా మండల పరిధిలో తంగరడోన, చిగళి, బిణిగేరి గ్రామాలలో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో ఆలూరు టీడీపీ ఇంచార్జీ వీరభద్ర గౌడ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ముందుగా ఆయా గ్రామాలలోనే టీడీపీ నాయకులు భాణసంచ పేల్చి, పూలమాలలు వేసి ఘన స్వాగతం పలికారు. అనంతరం వారు ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకోవడంతోపాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలు, చేస్తున్న అభివృద్ధిని వివరించారు. కరపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలూరు మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ శాలి సాహెబ్, టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి శేషాద్రి నాయుడు, యూత్ నాయకులు సతీష్ కుమార్, మేకల రంగనాథ్, యుగంధర్, మాజీ ఎంపీటీసీ జేమ్స్, అశోక్, మధు, ఎంపీటీసీ రహీంతుల్లా, మాజీ ఎంపీటీసీ శివకుమార్, మునిస్వామి, మానంది, బూత్ కన్వీనర్లు రూతుమ్, రంగస్వామి, రామాంజిని, శివకోటి, మల్లీస్వామి, నాగేశ్వరావు, మాజీ ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమం చంద్రబాబుతోనే సాధ్యం

విశాలాంధ్ర - గూడూరు: ప్రజా సంక్షేమం, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతోనే సాధ్యమని టీడీపీ మండల కన్వీనర్ జె.సురేష్ అన్నారు. సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా శనివారం మండలంలోని చనుగొండ్ల గ్రామంలో పర్యటించిన జె.సురేష్ ఇంటింటా తిరిగి ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధిని ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ అరులైన ప్రతి ఒక్కరికి సంక్షేమం అందాలనే ఉద్దేశంతో సూపర్ సిక్స్ పథకాలు అమలు చేసి పేద ప్రజల ఆర్థిక అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి చేసిందని గుర్తు చేశారు. టీడీపీ కార్యకర్తలు నాయకులు ఐక్యంగా ఉంటూ సంక్షేమ పథకాలను అభివృద్ధిని ప్రజలకు ఎప్పటికప్పుడు తెలియచేసి కూటమి ప్రతిష్టను పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో చనుగొండ్ల టిడిపి నేతలు గిడ్డయ్య, రామాంజనేయులు, ఆటో రంగడు, మోహను, రంగయ్య, బూడిదపాడు శ్రీను, యుగంధర్, బూత్ స్థాయి క్లస్టర్లు డాక్టర్ గోవిందు, పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

దొడ్డ నారాయణ రావు మృతికి సంతాపం

విశాలాంధ్ర - కర్నూలు: తెలంగాణ సాయుధ పోరాట యోధులు, నల్లగొండ జిల్లా సీపీఐ పూర్వ కార్యదర్శి కామ్రేడ్ దొడ్డ నారాయణరావు (95) మృతికి ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె.రామాంజనేయులు ఓ ప్రకటనలో సంతాపాన్ని తెలిపారు. తెలంగాణ సాయుధ పోరాట కాలంలో నిజాం రాచరిక పాలనకు వ్యతిరేకంగా ఆయుధాలు చేపట్టి పోరాటం చేసి, తెలంగాణ విముక్తి కోసం పోరాడిన కామ్రేడ్ దొడ్డా నారాయణ రావు నల్లగొండ జిల్లాలో హుజూర్ నగర్ సమితి అధ్యక్షులుగా, మండల పరిషత్ అధ్యక్షునిగా పనిచేశారు. నల్లగొండ జిల్లా సీపీఐ కార్యదర్శిగా పనిచేసి పార్టీ బలోపేతం కోసం పని చేశారు. తన తుది శ్వాస వదిలే వరకు పార్టీ పట్ల నిబద్ధత, అంకితభావంతో, ప్రజల కోసం నిస్వార్థంగా పనిచేసిన కామ్రేడ్ దొడ్డా నారాయణరావు మృతి కమ్యూనిస్టు ఉద్యమానికి తీరనిలోటని, ఆయన మృతికి సంతాపాన్ని తెలియజేస్తూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

మూడోసారి సీపీఐ మండల కార్యదర్శిగా టి.కృష్ణ ఎన్నిక

విశాలాంధ్ర - వెల్దుర్తి: సీపీఐ మండల కార్యదర్శిగా మూడవసారి వెల్దుర్తి మండల పరిధిలోని సూదేపల్లె గ్రామా నికి చెందిన మానికింది మాదన్న రెండో కుమారుడు టి.కృష్ణ ఏఐఎస్ఎఫ్ సంఘంలో పదో తరగతి చదువుకున్న రోజుల్లో సభ్యత్వం తీసుకొని, ఉద్యమాలకు ఆకర్షితులయ్యారు. ఇంటర్మీడియట్, డిగ్రీ డోన్‌లో పూర్తి చూసుకొని, పీజీ ద్రావిడ యూనివర్సిటీ కుప్పంలో చిత్తూరు జిల్లాలో జిల్లా సహాయ కార్యదర్శి చేసి, ప్రస్తుతం వెల్దుర్తి మండల కార్యదర్శిగా సాగుతూ, మూడవసారి ఎన్నిక కావడం పట్ల, చిన్న వ్యాపారస్తుల సంఘం అనిల్, రామాంజనేయులు, వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి వెంకటేశ్వర్లు, రాముడు నరసాపురం గ్రామ నాయకులు ఆంజనేయులు రత్నపల్లె గ్రామ నాయకులు మద్దిలేటి సీపీఐ పట్టణ కార్యదర్శి గిరిబాబు. చిన్నమాధులు శివ, ఏఐఎస్ఎఫ్ మండల మాజీ నాయకులు హరి కృష్ణ మనోహర్, ఎల్ల రాముడు హర్షం వ్యక్తం చేశారు.

తుంగభద్రా నదిలో ముగ్గురు గల్లంతు

విశాలాంధ్ర - మంత్రాలయం: ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి దర్శనార్థమై కర్ణాటక జిల్లా ఆసన్‌కు చెందిన ఏడు మంది భక్తులు వచ్చారు. తుంగభద్ర నదిలో స్నానాలు ఆచరించేందుకు శనివారం నదిలోకి వెళ్ళగా, నది ప్రవాహం ఎక్కువ ఉండడంతో ముగ్గురు భక్తులు గల్లంతయ్యారు. సమాచారం అందు కున్న పోలీసులు, మంత్రాలయం సర్పంచ్ తెల్లబండ్ల భీమయ్య గజ ఈతగాళ్లతో గాలింపు చర్యలు చేపట్టారు.

ఓహెచ్‌ఆర్ ట్యాంకు శుభ్రం చేయించిన సర్పంచ్

విశాలాంధ్ర - పెద్దకడబూరు: మండల పరిధిలోని కల్లుకుంట గ్రామంలోని ఓహెచ్‌ఆర్ ట్యాంకును శనివారం గ్రామ సర్పంచ్ ఇస్మాయిల్ శుభ్రం చేయించారు. ట్యాంకులో ఉన్న పూడిక తీయించి బ్లీచింగ్ పౌడర్ చెల్లించారు. సర్పంచ్ ఇస్మాయిల్ మాట్లాడుతూ ప్రతి నెలా ట్యాంకును శుభ్రం చేయించి, నీటిని శుద్ధి చేసి ప్రజలకు సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. గ్రామంలో తాగునీటి నీటి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. గ్రామంలో ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తెస్తే పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

మరిన్ని వార్తలు E-PAPERలో..

నేడు జరిగే సీపీఐ మండల మహాసభను జయప్రదం చేయండి

విశాలాంధ్ర - జూపాడుబంగ్లా : మండలంలో నిరంతరం ప్రజలు ఎదుర్కొంటున్న ప్రజా సమస్యలపై పాలక పార్టీలను అధికారులను నిలదీస్తూ మండలంలో అనేక సమస్యల పరిష్కార వేదికగా ఉన్న సీపీఐ మండల మహాసభ ఈ నెల 13న నిర్వహిస్తున్నామని ఆ పార్టీ జిల్లా నాయకులు రమేష్ బాబు తెలిపారు. ఈ మహాసభను మండల కేంద్రంలోని వైఎస్సార్ ఫంక్షన్ హాల్లో నిర్వహిస్తున్నామని, ఈ మహాసభ జయప్రదానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన తెలిపారు. ఈ సభలకు ముఖ్య అతిథులుగా సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు, రాష్ట్రకార్యదర్శి వర్గ సభ్యులు పి.రామ చంద్రయ్య, కార్యవర్గ సభ్యులు కె.రామాంజనేయులు, జిల్లా కార్యదర్శి ఎన్.రంగనాయుడు, రఘురామ్మూర్తిలు హాజరవుతున్నారని సీపీఐ జిల్లా నాయకులు ఎం.రమేష్ బాబు అన్నారు. శనివారం మండల కేంద్రంలో పార్టీ కార్యాలయంలో మహాసభ కరపత్రాలు మండల సమితి ఆధ్వర్యంలోవిడుదల చేశారు. అనంతరం రమేష్ బాబు మాట్లాడుతూ నేడు మండలంలో చేపట్టబోయే మహాసభకు కార్మికులు కర్షకులు, యువకులు, విద్యార్థులు ప్రతి ఒక్కరు పాల్గొని ఈ మహాసభను విజయవంతం చేయాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు నరసింహ, మక్బుల్ బాష, దస్తగిరి, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులతో కూలీ పనులు చేయిస్తున్న హెచ్ఎంపై చర్యలు తీసుకోవాలి : ఏఐఎస్ఎఫ్

విశాలాంధ్ర - కోడుమూరు : విద్యార్థులతో కూలీ పనులు చేయిస్తున్న హెచ్ఎంపై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి ఎస్. అల్తాఫ్ బాషా డిమాండ్ చేశారు. శనివారం స్థానిక ఏఐటీయూసీ కార్యాలయంలో ఏఐఎస్ఎఫ్ మండల సమితి ఆధ్వర్యంలో పత్రికా విలేకరుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి ఎస్ అల్తాఫ్ బాష మాట్లాడుతూ కోడుమూరు మండల కేంద్రంలోని జీవీఆర్ జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో గురువారం ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల మీటింగ్ సందర్భంగా విద్యార్థులతో కుర్చీలు మోయించడాన్ని ఏఐఎస్ఎఫ్ తీవ్రంగా ఖండిస్తున్నామని పేర్కొన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాల ఎంతోమంది తల్లిదండ్రులు కూలీ పనులకు, వలసలకు వెళ్లి పిల్లలను చదివిస్తు న్నారని చెప్పారు. తమలాంటి పరిస్థితి తమ పిల్లలకు రాకూడదని, తమ కష్టం వారికీ వద్దని విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పిస్తే, బావి భారత పౌరులు మార్చాల్సిన హెచ్ఎం, ఉపాధ్యాయులు విద్యార్థులకు చదువు చెప్పకుండా కూలీలుగా మార్చి పనులు చేపిస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే విద్యార్థులతో కూలీ పనులు చేపించిన జీవీఆర్ జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాల హెచ్ఎం, ఉపాధ్యా యులపై చర్యలు తీసుకోవాలని ఎంఈఓ, డీఈఓలను ఏఐఎస్ఎఫ్‌గా వారు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఏఐఎస్ఎఫ్ మండల నాయకులు ఇమ్రాన్, ఖాలీద్, సల్మాన్, సమీర్ పాల్గొన్నారు.

మద్యపాన, మత్తుపదార్థాల వ్యసన నిర్మూలనపై అవగాహన

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : ధర్మపేట, కర్నూలులోని మద్యపాన, మత్తుపదార్థాల వినియోగాన్ని నిరోధించేందుకు ఈ రోజు ఒక సమగ్ర అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. నిరక్షరాస్యులు, నైపుణ్యం లేని, ఆర్థికంగా వెనుకబడిన వర్గాల కార్మికులను లక్ష్యంగా పెట్టుకొని నిర్వహించిన ఈ కార్యక్రమం, ప్రజల్లో చెడు వ్యసనాల పట్ల జాగ్రత్తా భావాన్ని పెంపొందించే దిశగా కీలక అడుగైంది. ఈ కార్యక్రమాన్ని ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించగా, ప్రధాన అతిథిగా జిల్లా ప్రొహిబిషన్, ఎక్సైజ్ అధికారి సుధీర్ బాబు హాజరై, వ్యసనాల వల్ల వ్యక్తిగత జీవితాలు, కుటుంబ జీవనం, సమాజంపై పడే దుష్ఫలితాలను వివరించారు. వ్యసనాల నుండి విముక్తి పొందేందుకు అందుబాటులో ఉన్న ప్రభుత్వ సహాయక కార్యక్రమాల వివరాలు ప్రజలకు తెలిపారు. కార్యక్రమంలో ఎన్జీవో ప్రెసిడెంట్, కేర్ కమిటీ సభ్యులు రాజేంద్రప్రసాద్, ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ చంద్రహాస్, ప్రొహిబిషన్ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ చంద్రహాస్ మాట్లాడుతూ, సుమారు 100 మంది ప్రజలు ఉత్సాహంగా హాజరై వ్యసన విముక్తిపై విలువైన సమాచారం తెలుసుకున్నారని తెలిపారు. మత్తుపదార్థాల వినియోగం వల్ల వ్యక్తిగత ఆరోగ్య సమస్యలతో పాటు కుటుంబ సంబంధాలు, ఆర్థిక పరిస్థితి ఎలా దెబ్బతింటుందో వివరించారు.

క్షేత్ర స్థాయిలో ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలల తనిఖీ చేపట్టాలి

విశాలాంధ్ర - కర్నూలు ఎడ్యుకేషన్ : ఆర్టీఈ విద్యార్థుల నుండి ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని రాయ లసీమ విద్యార్థి సంఘాల జేఏసీ నాయకులు కోనేటి వెంకటేశ్వర్లు, పగ డాల ఆనంద్ బాబు, ఎద్దుపెంట అంజి, బాలక్రిష్ణ వాల్మీకి, ఎం.హరి క్రిష్ణ, కిరణ్ కుమార్ జిల్లా విద్యా శాఖ అధికారి శామ్యూల్ పాల్‌ను కోరారు. స్థానిక డీఈఓ కార్యాలయంలో వివిధ విద్యార్థి సంఘాల నాయ కులు డీఈఓను కలసి వినతి పత్రాన్ని అందజేశారు. వారు మాట్లాడుతూ రైట్ టు ఎడ్యుకేషన్ యాక్ట్-2009 నిబంధనలను అనుగుణంగా ప్రవేట్ కార్పొరేట్ పాఠశాలలో 25శాతం ఉచిత విద్య అమలులో నిర్లక్ష్యం వహించిన మండల విద్యా శాఖ అధికారులపై కఠిన చర్యలు తీసుకో వాలని, ఆ విద్యార్థుల నుండి ఫీజులు వసూలు చేస్తున్న పాఠశాలల గుర్తింపు రద్దు చేయాలని విద్యార్థి సంఘాల జేఏసీ నేతలు కోరారు.

పార్టీ గెలుపే లక్ష్యంగా పని చేస్తా..

విశాలాంధ్ర - పెద్దకడబూరు : మండలంలో వైసీపీ గెలుపు లక్ష్యంగా పని చేస్తానని వైసీపీ ఎస్సీ సెల్ మండల నాయకులు బొగ్గుల అర్లప్ప అన్నారు. శనివారం వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులు వై. ప్రదీప్ రెడ్డిని ఎమ్మిగనూరులో స్వగృహం నందు మర్యాదపూర్వకంగా కలిసి శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఆయన మాట్లాడుతూ పార్టీ గెలుపే లక్ష్యంగా ముందుకు తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ముక్కరన్న, ప్రసాద్, ఏసన్న, జంబన్న, బొగ్గుల యువరాజ్, లోకయ్య, సుధాకర్ పాల్గొన్నారు.

ట్రాఫిక్ భద్రతపై అవగాహన

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : ట్రాఫిక్ నియమాలు, భద్రతపై ఆళ్లగడ్డ పోలీసులు ప్రయాణికులకు, వాహన దారులకు అవగాహన కల్పిస్తున్నారు. కర్నూలు రేంజ్ డీఐజీ కోయ ప్రవీణ్ ఆదేశాల మేరకు జిల్లా ఎస్పీ అదిరాజ్ సింగ్ రానా సూచనలతో ఆళ్లగడ్డ డీఎస్పీ ప్రమోద్ నాయకత్వంలో ఆళ్లగడ్డ సబ్‌డివిజన్ పరిధిలో రోడ్డు భద్రత, ట్రాఫిక్ అవగాహన కార్యక్రమాలు శనివారం విస్తృతంగా నిర్వహించారు. అహోబిలం బైపాస్ వద్ద రూరల్ పోలీసులు ప్రయాణికులకు హెల్మెట్ అవసరం, రోడ్డు భద్రతా నియమాలు తదితర అంశాలపై సూచనలు అందించారు. ఈ సందర్భంగా ప్రజలకు ట్రాఫిక్ నియమాలు, మోటార్ వెహికల్స్ చట్టం, ప్రయాణ సమయంలో పాటించవలసిన భద్రతా జాగ్రత్తలపై విస్తృతంగా అవగాహన కల్పించారు. అధిక ప్రయాణికులతో నడిపే ఆటోల వారిని హెచ్చరించారు.

పల్లెనిద్ర నిర్వహిస్తున్న జిల్లా పోలీసులు

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు: సమస్యాత్మక గ్రామాలలో జిల్లా వ్యాప్తంగా ప్రతి రోజు ఆరు గ్రామాల్లో రాత్రి బస (పల్లె నిద్ర) కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. జిల్లా ఎస్పీ విక్రాంత్‌పాటిల్ ఆదేశాలతో గ్రామస్తులతో మాట్లాడి గ్రామాల్లోని పరిస్థితులపై ఆరా తీస్తున్నారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తుల పట్ల కఠిన చర్యలు తీసుకుంటామని, ఎవరైనా గొడవలకు పాల్పడినా, అసాంఘిక కార్యకలాపాల జోలికెళ్లినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తున్నారు. డబ్బులు ఇస్తే ఉద్యోగం ఇప్పిస్తామని చెప్పే దళారుల మాటలు నమ్మకూడదన్నారు. మహిళలు, బాలబాలికల పై జరిగే నేరాల గురించి, సైబర్ మోసాల బారిన పడకూడదని, అపరిచిత కాల్స్, లింకులు క్లిక్ చేయరాదని, బ్యాంకు ఖాతాల ఓటీపీలు ఎవరికి చెప్పకూడదని, రోడ్డు ప్రమాదాల గురించి ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. ఎవరైనా సైబర్ నేరాల బారిన పడితే 1930కి కాల్ చేసి సమాచారం అందించాలని ప్రజలకు అవగాహన చేస్తున్నారు. ద్విచక్ర వాహనం నడిపే సమయంలో ప్రతి ఒక్కరు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని అవగాహన చేస్తున్నారు. యువత చెడు వ్యాసనాలకు లోను కాకుండా కుటుంబాలకు తోడుగా ఉండాలని తెలియజేస్తున్నారు. ఈ కార్యక్రమాలలో పోలీసు అధికారులు, గ్రామాలలోని ప్రజలు యువత, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

విశాలాంధ్ర - కర్నూలు సిటీ : నగరంలో వివిధ దశల్లో ఉన్న అభివృద్ధి పనులను వేగవంతం చేసి, త్వరితగతిన పూర్తి చేయాలని నగరపాలక కమిషనర్ పి.విశ్వనాథ్ అధికారులను ఆదేశించారు. శనివారం ఆయన పలు ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులు, ఐదో శానిటేషన్ డివిజన్ కార్యాలయం, గడియారం ఆసుపత్రి, పాత తుంగభద్ర పంప్ హౌస్, వాహనాల మరమ్మత్తుల షెడ్, గార్గేయపురం డంప్ యార్డులో బయోమైనింగ్, శునకాల సంతాన నియంత్రణ కేంద్రాన్ని పరిశీలించారు. ఆయా పనులను ఏయే దశలో ఉన్నాయని, వాటి పురోగతిపై ఆరా తీశారు. పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పురోగతిలో ఉన్న పనులను పూర్తి చేసేందుకు అవసరమైన చర్యలు త్వరితగతిన తీసుకోవాలని, అభివృద్ధి పనుల్లో జాప్యం తగదని సూచించారు. పారిశుద్ధ్యానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, తాగునీటి సరఫరా మెరుగుపరిచేందుకు చర్యలు చేపట్టాలన్నారు. గడియారం ఆసుపత్రి ఆధునికీకరణ పనులు, బయో మైనింగ్, శునకాల సంతాన నియంత్రణ ఆపరేషన్లు మరింత వేగవంతం చేయాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్జీవి కృష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీష్ రెడ్డి, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డిలు పాల్గొన్నారు.

టీడీపీతోనే రాష్ట్రాభివృద్ధి : ఎమ్మెల్యే

విశాలాంధ్ర - సి.బెళగల్: రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తోనే రాష్ట్ర అభివృద్ధి జరుగుతుందని కోడు మూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి అన్నారు. శనివారం మండల పరిధిలోని బూరన్‌దొడ్డి గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు అనే కార్యక్రమంలో భాగంగా కార్యక్రమానికి కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి గ్రామంలో డోర్ టు డోర్ తిరిగి కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. గ్రామంలో కార్యక్రమాన్ని ముగించుకొని తిరిగి వస్తున్న ఎమ్మెల్యేకు బెలగల్ చెరువు దగ్గర ఉన్న చేపలు పట్టేవారు, వారి సమస్యలను తెలియ చెప్పడానికి ఎమ్మెల్యేను చెరువు దగ్గరనే ఆపి, వాళ్ల సమస్యలను ఎమ్మెల్యేకు ఎంపీటీసీ వీరన్న గౌడ్ చాలా కుటుంబాలు ఈ చెరువుపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారని, వీరితోపాటు చుట్టుప్కలి సుమారు పది గ్రామాల రైతుల బావులు, బోర్లకు నీటి ఊటలు పెరిగే అవకాశం ఉందని, ఈ చెరువుకు నీటిని విడుదల చేయించాలని ఎంపీటీసీ వీరన్న గౌడ్ కోరారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే అక్కడ నుండే వెంటనే ఎస్సీకి ఫోన్ చేసి చెరువుకు నీళ్లు వదిలి చేపలు పట్టే వాళ్ళకు న్యాయం చేయాలని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో బోయ చంద్రశేఖర్, కొత్తకోట హరి, ఆ గ్రామ టీడీపీ నాయకులు కడియాల శరత్ పాల్గొన్నారు.

సుపరిపాలన చంద్రబాబుతోనే సాధ్యం

విశాలాంధ్ర - ఆస్పరి : సుపరిపాలన ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు తోనే సాధ్యమని ఆలూరు టీడీపీ ఇంచార్జీ వీరభద్ర గౌడ్ అన్నారు. సుపరి పాలనలో తొలి అడుగు కార్య క్రమంలో భాగంగా మండల పరిధిలో తంగరడోన, చిగళి, బిణిగేరి గ్రామాలలో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో ఆలూరు టీడీపీ ఇంచార్జీ వీరభద్ర గౌడ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ముందుగా ఆయా గ్రామాలలోనే టీడీపీ నాయకులు భాణసంచ పేల్చి, పూలమాలలు వేసి ఘన స్వాగతం పలికారు. అనంతరం వారు ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకోవడంతోపాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలు, చేస్తున్న అభివృద్ధిని వివరించారు. కరపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలూరు మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ శాలి సాహెబ్, టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి శేషాద్రి నాయుడు, యూత్ నాయకులు సతీష్ కుమార్, మేకల రంగనాథ్, యుగంధర్, మాజీ ఎంపీటీసీ జేమ్స్, అశోక్, మధు, ఎంపీటీసీ రహీంతుల్లా, మాజీ ఎంపీటీసీ శివకుమార్, మునిస్వామి, మానంది, బూత్ కన్వీనర్లు రూతుమ్, రంగస్వామి, రామాంజిని, శివకోటి, మల్లీస్వామ, నాగేశ్వరావు, మాజీ ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమం చంద్రబాబుతోనే సాధ్యం

విశాలాంధ్ర - గూడూరు: ప్రజా సంక్షేమం, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతోనే సాధ్యమని టీడీపీ మండల కన్వీనర్ జె.సురేష్ అన్నారు. సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా శనివారం మండలంలోని చనుగొండ్ల గ్రామంలో పర్యటించిన జె.సురేష్ ఇంటింటా తిరిగి ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధిని ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ అరులైన ప్రతి ఒక్కరికి సంక్షేమం అందాలనే ఉద్దేశంతో సూపర్ సిక్స్ పథకాలు అమలు చేసి పేద ప్రజల ఆర్థిక అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి చేసిందని గుర్తు చేశారు. టీడీపీ కార్యకర్తలు నాయకులు ఐక్యంగా ఉంటూ సంక్షేమ పథకాలను అభివృద్ధిని ప్రజలకు ఎప్పటికప్పుడు తెలియచేసి కూటమి ప్రతిష్టను పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో చనుగొండ్ల టిడిపి నేతలు గిడ్డయ్య, రామాంజనేయులు, ఆటో రంగడు, మోహను, రంగయ్య, బూడిదపాడు శ్రీను, యుగంధర్, బూత్ స్థాయి క్లస్టర్లు డాక్టర్ గోవిందు, పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

విశ్వజనీయమైంది విజ్ఞానం : మాజీ ప్రొఫెసర్

విశాలాంధ్ర - కర్నూలు వైద్యశాల: విజ్ఞానం విశ్వజనీయమైనదని విజ్ఞానచింతన పరిశోధకులు మాజీ ప్రొఫెసర్ దేవరాజు మహారాజు అన్నారు. సుందరయ్య విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో కర్నూలు నగరంలోని స్థానిక డిఎస్ కళ్యాణ మండపంలో నిర్వహిం చిన విద్యారంగం వైజ్ఞానిక దృక్పథం సదస్సు కు ఆయన ముఖ్య వక్తగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజ అభివృద్ధికి సైన్సు ఎంతో తోడ్పాటు నిస్తుందన్నారు. సైన్సు వాస్తవాలకు అడ్డం పడుతుందన్నారు.దీనివల్ల ప్రజలకు విజ్ఞానం బలమైన కృషి సామర్థ్యాన్ని శ్రమైక జీవన సౌందర్యాన్ని గౌరవించే పద్ధతులను పెంపొందిస్తుందన్నారు. దీని కారణంగా మనిషికి అవసరాలను పనులను సరళతరం చేసి మరింత అందుబాటులోకి తెస్తుందన్నారు. ప్రజలు ఎప్పుడు నిజాల్ని మార్చలేరని, తాత్కాలికంగా నిజాల్ని కప్పి పెట్టినప్పటికీ నిజమే చివరికి ప్రజల్ని మారుస్తుందన్నారు. సైన్స్ కారణంగా కాలుష్యం కావడం లేదని, మత తత్వం వల్ల సమాజం తీవ్ర స్థాయిలో కలుషితమవుతుందన్నారు. సమాజంలో దేవుడు దయ్యాల పేరిట మూఢనమ్మకాలు విస్తృతమవుతున్నాయని అన్నారు. మతానికి సైన్సు ఉనికిగా మారిందన్నారు.అందుకు ఆయా మత సంస్థలు వాడుతున్న విజ్ఞాన సాంకేతిక వస్తువులే నిదర్శనం అన్నారు. మనిషికి మించిన అతీత శక్తి మరొకటి లేదన్నారు. మనిషి కేంద్రంగా అభివృద్ధి సాగాలన్నారు. సైన్సు మనిషి జీవిన్న వేగాన్ని ఆయువు ప్రమాణాలను పెంచిందన్నారు. ప్రతి మానవుడు విశ్వనరుడేనని అన్నారు. మానవుల్లో అంతరాలు లేవన్నారు. సత్యాన్ని సత్యంగా అసత్యాన్ని అసత్యంగా చూసినప్పుడే సమాజంలో విజ్ఞానానికి బలం చేపడుతుందన్నారు. సైన్సును మతోన్మాద శక్తులు కార్పొరేట్ శక్తులు స్వార్థం కోసం వినియోగించడం దుర్మార్గమన్నారు. సైన్సు టెక్నాలజీ సామాన్యులు అందరి దరికి చేరాలన్నారు. యుటిఎఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు సురేష్ కుమార్ మాట్లాడుతూ వర్గ సమాజంలో సైన్సు ప్రాముఖ్యత అత్యంత ప్రధానమైనది అన్నారు. సైన్సు చుట్టే సమాజాభివృద్ధి నెలకొని ఉందన్నారు. విద్యార్థుల్లో శాస్త్రీయ విజ్ఞానం పెంపొందించాలన్నారు. మూఢవిశ్వాసాలను పారదోలాలన్నారు. విద్యలో మత సంబంధ అంశాలను చెప్పించే కుట్ర ప్రస్తుతం కొనసాగుతుందన్నారు. ఇది ప్రజాస్వామ్యానికి లౌకిక తత్వానికి పెను ప్రమాదంగా మారనుందన్నారు. దీన్ని ప్రజలు తిప్పి కొట్టాలన్నారు. విజ్ఞానం భవిష్యత్తు తరాల ఆస్తిగా మారాలన్నారు. ఈ కార్యక్రమానికి సుందరయ్య విజ్ఞాన కేంద్రం నాయకులు ధనుంజయ అధ్యక్షతన అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో సాహితీ స్రవంతి రాష్ట్ర అధ్యక్షులు మోహన్, సాహితీ స్రవంతి రాష్ట్ర కార్యదర్శి జంధ్యాల రఘుబాబు, ఉర్దూ యూనివర్సిటీ డీన్ అక్తర్ భాను, ప్రజాశక్తి జనరల్ మేనేజర్ నరసింహ, విశాలాంధ్ర జనరల్ మేనేజర్ కే నాగరాజు, మౌర్య హాస్పిటల్ చీఫ్ మేనేజింగ్ డైరెక్టర్ కంచర్ల హరిప్రసాద్, సుందరయ్య విజ్ఞాన కేంద్రం నాయకులు ప్రసాద్ శర్మ, రంగస్వామి, జేవీవీ జిల్లా అధ్యక్షులు చంద్రమోహన్, బీడీ సుధీర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

చురుగ్గా సాగుతున్న చిన్న కాలువ పనులు

విశాలాంధ్ర - హొళగుంద: తుంగభద్ర ప్రాజెక్ట్ పరిధిలోని చిన్న కాలువ మరమ్మతు పనులకు నిధులు విడుదల కావడంతో అధికారులు కాలువ మరమ్మతుపనులను చేపట్టారు. కాల్వ డీపీలు, చిన్న కాలువలు, జీప్ ట్రాక్, కంట్రోల్ పాయింట్ పనులు చురుగ్గా సాగుతున్నాయి. ఎల్లెల్సీ చైర్మన్ మిక్కిలినేని శివప్రసాద్, సాగునీటి సంఘం అధ్యక్షుడు-2 బి.ఉస్మాన్, ఉపాధ్యక్షుడు సిద్ధిక్ సాబ్ ఆధ్వర్యంలో డీపీ 55లో పనులు జరుగుతున్నాయి. ఈ సందర్భంగా ఆయకట్టు రైతులు మాట్లాడుతూ గత ప్రభుత్వ హాయంలో చిన్న కా లువలను పట్టించుకోకపోవడంతో పొలాలకు నీరు సక్రమంగా ప్రవహించేది కాదని, కంట్రోల్ పాయింట్లు ధ్వంసమై నీరు వృధా అయ్యేదని, చిన్న కాలువలో నీరు సక్రమంగా ప్రవహించక పొలాలకు నీరు మళ్లించాలంటే తీవ్ర ఇబ్బంది పడే వారమని రైతులు తెలిపారు. కూటమి ప్రభుత్వం రైతు సమస్యలు తీర్చడానికి లక్షలాది రూపాయలను చిన్న కాలువ మరమ్మతులకు కేటాయించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

ఎమ్మెల్యేలను మర్యాదపూర్వకంగా కలిసిన మున్సిపల్ కమిషనర్

విశాలాంధ్ర - కర్నూలు సిటీ : మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన పి. విశ్వనాథ్ పాణ్యం, కోడు మూరు ఎమ్మెల్యేలను మర్యాదపూర్వకంగా కలిశారు. శనివారం పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డిని ఆమె క్యాంపు కార్యాలయంలో, కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరిని ఆయన కార్యాలయంలో కలిసి కమిషనర్ పుష్పగుచ్ఛం అందజేశారు.

రైతులకు యురియా సమస్య రానివ్వం

విశాలాంధ్ర - నందవరం: ఎట్టి పరిస్థితిలో రైతులకు యురియా సమస్య రానివ్వమని సొసైటీ చైర్మన్ ధర్మపురం గోపాల్, టీడీపీ బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈరన్న గౌడ్, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ దేశాయ్ మాధవరావు, మండల కన్వీనర్ కాశీం వలిలు అన్నారు. శనివారం నందవరం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘంలో యూరియాను పంపిణీ చేసిన చేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ సుధీర్, టీడీపీ సీనియర్ నాయకులు రైస్ మిల్ నారాయణరెడ్డి, చిన్న రాముడు, రామకృష్ణారెడ్డి, గజేంద్ర రెడ్డి, భార్గవ్, ఐటీడీపీ వీరేష్, మిట్ట సోమాపురం వీరేష్, ఆదిశేషు, ఈరన్న, జనసేన మండల అధ్యక్షులు ఎల్లప్ప, కార్యదర్శి సుదర్శనం, సిబ్బంది వీరేష్, మల్లికార్జున, ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

అమ్మకాల్లో లింకులు పెడితే చర్యలు తప్పవు

విశాలాంధ్ర - ఆదోని రూరల్: ప్రభుత్వ ఆదేశాలను తిరస్కరించి యూరియా అమ్మకంలో వేరే ప్రొడక్ట్‌ను లింకు చేసి అమ్మకాలు చేపడితే అమ్మకపుదారులకు చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని మండల వ్యవసాయ అధికారి బీవీజీ సుధాకర్ తెలిపారు. శనివారం పట్టణంలోని పలు దుకాణాల్లో ఏడీ, ఏవో వ్యవసాయ అధికారులు ముమ్మరంగా తనిఖీలు నిర్వహించారు. డిమాండ్ అయిన ఎరువులకు లింకులు పెట్టి అమ్ముతున్నారనే సమాచారంతో తనిఖీలు చేపట్టి ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఏ ఒక్క రైతు అవసరమైన ఎరువులు పొందక ఇబ్బందులకు గురి కాకూడదని వారన్నారు. 320 యూరియా బస్తాలు డీసీఎంఎస్ ద్వారా, 950 ఏరియా బస్తాలు ప్రైవేట్ డీలర్ల ద్వారా పంపిణీ చేయడం జరిగిందన్నారు. 238 మంది రైతులకు యూరియా పర్మిట్లు జారీ చేయడం జరిగిందన్నారు. యూరియా అవసరమైన ప్రతి రైతు, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రైవేట్ డీలర్లు వీరియా అమ్మకంలో అక్రమాలకు పాల్పడితే లైసెన్సులు రద్దు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఏఈఓ సతీష్ పలువురు పాల్గొన్నారు.

కరాటే భవిష్యత్తులో ఉపయోగపడుతుంది

విశాలాంధ్ర - బనగానపల్లె: పట్టణంలోని పెండేకంటి వెంకట సుబ్బయ్య స్టేడియం నందు కరాటే మాస్టారు భాషా ఆధ్వర్యంలో యోగా అవగాహన సదస్సు జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బనగానపల్లి జూనియర్ సివిల్ జడ్జి ప్రతిమ పాల్గొన్నారు. జడ్జి మాట్లాడుతూ యోగా, కరాటే నేర్చుకోవడం వలన భవిష్యత్తులో ఆడ పిల్లలు తమను తాము రక్షించుకోగలరని పిల్లలలో దృఢ విశ్వాసము ఏర్పడుతుందన్నారు. అంతర్జాతీయ కరాటే పోటీలలో పాల్గొని బనగానపల్లెకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో మునిస్వామి యోగ మాస్టర్, కరాటే ఫయాజ్, అడ్వకేట్ ఎస్ఎండీ రఫీ, ఫిదా హుస్సేన్, ఫిరోజ్, జియా, అడ్వకేట్ విక్రమ్ పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరి

విశాలాంధ్ర - కోవెలకుంట్ల : ట్రాఫిక్ నిబంధనలు, భద్రతపై సీఐ హనుమంతు నాయక్ ప్రయాణికులకు, వాహనదారులకు అవగాహన కల్పించారు. పట్టణ పరిధిలోని బనగానపల్లె సర్కిల్ నందు శనివారం రోడ్ల భద్రత, ట్రాఫిక్ నిబంధనల అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై మల్లికార్జున్ రెడ్డి, సంజామల ఎస్ఐ రమణయ్య, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.